శ్రీరస్తు.

565

పిల్లలకొఱకు

విఘ్నేశ్వర పద్యములు.

ఏటిని

ముద్రాయతనాజుండగు

దశమంతరావు రామమూర్తి

రచించెను.

మొదటికూర్పు 500 ప్రతులు.

అనకాపల్లి

శ్రీ వేంకటరమణవిలాస ముద్రాక్షరశాల

ముద్రితము.

1911

వెల రు 0-0-6

పీఠిక.

ఇందలి కథయును, పద్యములును సాధ్యమగునంతవఱకు, చిన్నతరగతి బాలురకును, బాలికలకును గ్రాహ్యమగునట్లు లిఖింపఁబడినయది. గనుక నచ్చటచ్చట కొన్ని సంధులు మొదలగునవి విడవబడి, వ్రాయఁ దటస్థించెను. ఈదిగువ పద్యము చాటువుగానుదహరింపఁబడినది.

అనకాపల్లి.
17-8-1911

డి. రామమూర్తి.

(వినాయక చతుర్థీచంద్రదర్శనము)

ఉ॥ "పూర్ణతయించుకేనియును బూజ్యత లేశమూఁ
లేకయుండినన్।
నిర్ణయదిత్తులై జనులు నిన్నఁ నిందలు సేయుచుం
దినన్। (మ. వి.)
వర్ణఘనంబుమాని కవి వర్గము దూషణఁ జేయు
చుండినన్।
కర్ణయుగంబులన్నవి చాఁ గౌరవమే నిలువన్
సితాచరా"। (మ. వి.)

విఘ్నేశ్వరునికథ.

బాలులారా!

ఒకరోజున పార్వతీదేవి యభ్యంగనస్నానముఁ జేయునపుడు క్రిందఁబడిన నలుఁగుతాలికలన్నియు కూడదీసి వాటిని యొకబొమ్మవలె జేసెను. ఆబొమ్మ మిక్కిలి చక్కగా నగుపడుటచేత పార్వతీదేవి బ్రహ్మనా పిలిపించి, దానికి ప్రాణముపోయించెను. ఇట్లయిన తరువాత యాపిల్లవానిని తన కుమారునిగాఁ భావించి, యామె వానిచేతికి నొక చిన్న శూలమునిచ్చి, యితరులను లోనికి రానీయవద్దని చెప్పి, తాను స్నానము చేయుటకు వెళ్లెను. ఇంతట, యీశ్వరుఁడు తపస్సు చాలించి కైలాసపర్వతమునుండి యింటికి వచ్చెను. గాని శూలముఁ ధరించిన యా బాలుఁడు, యీ

శ్వరుని యడ్డగించి, లోనికిరానీయకుండెను. ఈశ్వరుడు బలత్కారముగా లోనికి వెళ్లబోవుచుండ, యాబాలుడతనిని శూలముతో పొడిచి యాటంకపరిచెను. ఇంతట యీశ్వరునకు కోపమువచ్చి, యాబాలుని, తనశూలముచేత సంహరించి, లోనికి ప్రవేశించెను. తరువాత పార్వతీదేవి స్నానము చాలించి, ద్వారముచెంత పిల్లవానినిగానక, తన భర్తయగు యీశ్వరునివలన, జరిగిన ప్రమాదముఁ దెలుసుకొని, మిక్కిలి విచారించి, యంత స్వల్పాయుర్దాయమునిచ్చినందుకు బ్రహ్మపైమండిపడుచు, కోపాగ్నిరాల్చుచుండెను. ఆమెయొక్క యాగ్రహమునకు, లోకములన్నియు తల్లడిల్లి మూడుకోట్లదేవగణంబులును చేరి, బాలునిమరలబ్రతికించుటకు, నుత్తరముఖముగాపరుండియున్న యెవరిశిరస్సైనను ఖండించి తీసుకొనిరమ్మని భటులకు, యాజ్ఞాపించిరి. గానియుత్తరముఖముగా నొక యేనుగుమాత్రము పడుకొనియుండెను. గనుక దానిశిరస్సును తీసుకొనివచ్చియా

బాలుని మొండెమునకు నతకగా, యతడు తిరిగి సజీవుడయ్యెను. అందరును మిక్కిలి యానందించియా బాలునకు గొప్పగొప్ప వరములనిచ్చిరి. నాలుగు చేతులును, రెండుకాళ్లును యేనుగుముఖమునుగల యాబాలునకు విఘ్నేశ్వరుడని పేరుబెట్టిరి. విఘ్నేశ్వరునిభక్తుడయిన భృంగియనువాడు వాహనముగానొకయెలుకను తీసుకొనివచ్చి యతనికి బహు మతిఁజేసెను. గనుకవిఘ్నేశ్వరునకు, యెలుకవాహనుడనిపేరువచ్చెను. ఏనుగుతలఁతీసుకొనివచ్చినప్పుడది ప్రక్కవాటుగా, తెగియుండుటచేత, దానియందు నొక్కటేదంతము, యుండెను. గనుక యితనికియేకదంతుడని పేరువచ్చెను.

భాద్రపదశుద్ధ చతుర్థిరోజున విఘ్నేశ్వరుడు, యనేకజనులచేతఁబూజింపబడి వారిచ్చినయుండ్రాళ్లు మొదలగునవి పూర్తిగాభుజించి మిగిలినవి చేతులతోబట్టుకొని బొజ్జయొక్క భారముచేత, తప్పటడుగులువేసుకొని తల్లిదగ్గరకు వడివడిగా నింటికిఁబోవుచుండెను. ఈచర్యనంతయు దోషబుద్ధిగల చంద్రుఁడు

డుచూచి దృష్టివేయగా కడుపు బ్రద్దలయి విఘ్నేశ్వరుడు నేలఁ మూర్ఛిల్లెను. ఈసంగతి పార్వతికిఁ దెలసి ద్రోహియగు చంద్రుని యీరోజునఁ జూచినవారికిఁ దప్పక నిందలు కల్గునని శాపమిచ్చి, తన కుమారుఁడగు విఘ్నేశ్వరుని యుదరమును పాములతో కలియగట్టి యాబాలుని లేపి యింటికిఁ దీసుకొనిజనియెను.

పార్వతీదేవి శాపప్రకారము వినాయక చతుర్థి రోజున, శ్రీకృష్ణునికి, పాలయందు చంద్ర బింబము, యగుపడగా గొప్ప యపనింద సంభవించెను. “తనతమ్ముడగు ప్రసేనజిత్తుని జంపి శమంతకమణిని శ్రీకృష్ణుడు దొంగిలించెనని” సత్రాజిత్తుడు నిందవేయఁగా కృష్ణుడీయపవాదఁసహింపక నిజము తెలియుటకై యడవికి బయలుదేరెను. ఆయరణ్యమందు కొంతదూరమున మరణమునొందిన ప్రసేనజిత్తుని శరీరమును, మఱికొంతదూరమున యొక సింహపు కళేబరమును, ఆవెనుక; నొకజాంబవంతుని యడుగుజాడలును, వానికియగుపడినవి. వాటిననుసరించి; శ్రీకృష్ణుఁడు జాంబవంతుని గుహాయందు ప్రవేశించి,

శమంతకమణినికనుఁగొని, జాంబవంతునితో పోరాడి మణినిదీసుకొని సత్రాజిత్తునకుజూపి, తననిందబాపుకొని మిక్కిలి ఘనతఁబొందెను.

అనకాపల్లి.
10-8-1911

ద॥ రామమూర్తి.



—పిల్లలకొఱకు విఘ్నేశ్వర పద్యములు.—

కావు కావు కావు కరిముఖ వేగమే
దేవ దేవ దేవ దీనరక్ష
పెద్దబొజ్జఁనీవు పెరిగించుకొనిమాతో
పలుకకుండు టేల పంతమేల.

చాలనేడుమంచి చలిమిడిఁవడపప్పుఁ
పిండివంటలెన్నొ పెడుదుఁనీకు

బీయే యల్ టీవరకు విద్యవచ్చెడులాగు
బ్రోచుచుండవలయుఁ బుద్ధినొసగి.

" పొట్టివానికుండు పుట్టెడుబుద్ధులు"
అనినరీతిఁనీకు నమరియుండుఁ
పుడమిలేదునిన్ను బోలినదైవంబు
విఘ్నరాయ లోక వినుతనీయ.

వసుధనెపుడుఁబ్రోచు పార్వతీపరమేశు
లనగఁనీదుజనని జనకులరయ
జగతిఁనీదుపుణ్య చరితమేమనవచ్చుఁ
విఘ్నరాయ లోక వినుతనీయ.

నీదుమాతకెంత నీయందుప్రేమంబు
కలదుదేవకోటి గణమునెల్లఁ
బరగఁవరములీయఁ బనిచిరప్పించెగా
విఘ్నరాయలోక వినుతనీయ.

ఇంతమతమువైచి యెలుకపైఁగూర్చుండి

యేనుగంత తొండమూను వాఁడ
పూవులెన్నొ దెచ్చి పూజజేసెదఁనిన్ను
విఘ్నరాయలోక వినుతనీయ.

ఉక్క వేయఁనీకు నెక్కువశ్రమ లేదు
చేటలంత లేసి చెవులుకలవు
వినవకల్తయేల విసరుకొనఁగనీకు
విఘ్నరాయలోక వినుతనీయ.

వల్లేరుకాయఁని పలికెదరనిబోలు
కరిభంగినొప్పెదు కాళ్లుగావు!
ఉండ్రంబులందఁనీ తెండేలవనిబోలు
నాల్గుచేతులతోడ వలరినావు!
ఉదరోద్భవుండని యూహింతురనిబోలు
వలుగుబాలికలచేఁ వెలసినావు!
పూర్ణాయువీరీతిఁ పొలుపొందబోలునీ
జనకునిచేఁనాడు సమసినావు!

నీదుచర్యలుచూడఁగఁనింపుమీర

నిచటఁ నవరాత్రమెల్లఁ మా యింటనుండి
శుభములొసగుము శ్రీరమ్య శూలితనయ
మరలనంపెదఁ నిన్ను నీ మాతకడకు.

"గొంతుకెగదాయనం ప్రాళ్లు కొసరితినుచు
నాశతీరక కాబోలు నౌర కొన్ని
బొజ్జఁ దుకొని వేవేగఁ బోవుచుండె"
నాఁడు శశిదోషదృష్టిఁ కినకఁ బూని
శాపమిారోజు దృష్టిఁ జనినవాఁ
నేడు శశి నెవ్వరునుఁ జూడఁగూడదనుచు.

మా దుర్గృహమునఁ నీవేళఁ మంచివిందు
భోజనము దొరక్క విఘ్నేశ మొదట నీకు
గొప్ప బూరెలు నొబ్బట్లు నప్పడములు
పాలతోఁ పాయసము పరమాన్న పానకములు
వేడి వేసిఁ నీకు నైవేద్యమొసగి
పిదపఁ నే రగించెద ప్రీతితోడ.

కర్పూరభోగాలు కమ్మగాఁ జేయింతు

కరుణతో మమ్మింత కావవయ్యా
కల్లేకుగాయలు కొల్లలై జేయింతుఁ
దయతోడ మమ్మింత దలపవయ్యా
గొప్పగానుండ్రాళ్ల కుప్పలుగురిపింతుఁ
పూర్తిగాఁదయఁబూని బ్రోవవయ్యా
చంద్రకాంతులుచాల శ్రద్ధగాఁ జేయింతు
కనులపండువుసేయగాంచవయ్యా

పనస నారింజ రసదాళి ఫలములొసఁగి
మొగలి చంగల్వపూలతో పూజసేతు
వలసియుండినచో వెల్గ పండ్లుదెత్తు
గానఁబ్రోవుము విఘ్నేశ గణపతీశ.

వెలగిపాలయందు శ్రీకృష్ణుఁడొకనాఁడు
చందమామఁజూచె నిందవచ్చె
నీదుతల్లి కావ్య నిజము నే మనవచ్చు
విఘ్నరాయలోక వినుతనీయ.

మణినిదొంగిలించె మాయకాఁడితఁడని
జనులు ఘోషసేయ సాగిరంతో

యాదవుడు కృష్ణుఁడిట్టి యపవాదఁ బైవడ
బయలు వెడలె నిజముఁ బయలుపరువ.

అంధకారబంధు రావృతమైనట్టి
ఘోరయడవిఁ జొరఁగఁ గొంటి యలసి
జాంబవంతుఁ గెలిచి సాధించె మణి సత్తు
ఘనులకింతకంటెఁ గష్టమెద్ది ?

తనదు తమ్ముఁ జంపి తడయక మణిఁ గూడ
దొంగిలించె నితడు ద్రోహి మిగుల
యనుచుఁ బలికె కాదె! యల్ల సత్రాజిత్తు
డారయనుచు కృష్ణుఁ డిఁక యెటుల.

"ఇట్టి లేని నింద నిటఁదు నాపైఁ గ్రవె చెఁ
గాన దీని శ్రద్ధగా వినిన
వారికెల్ల శుభము వర్ధిలు చుండును
నిందలెవ్వి రావు నిశ్చయముగ."

సమాప్తము. శ్రీ శ్రీ శ్రీ

పూర్వకవి విరచితములు.

శ్రీశంభుతనయునకుఁ సిద్ధగణనాథునకు
వాసిగలదేవతా వందితునకు
నాపరసవిద్యలకు నాదిగురువైనట్టి
భూసురోత్తములకు పూజ్యుతునకు ॥జయ॥

నేరేడుమారేడు నెరజమ్మిమామిడి
దూర్వాలుచెంగల్వ లుత్తరేణి
వేరువేరుగ దెచ్చి వేడ్కతో బూజించి
[illegible] దేవ[illegible] [illegible] ॥జయ॥

పానకంవడపప్పు [illegible] [illegible]
[illegible]
తేనెయరటిపండ్లు [illegible] [illegible]
చాలగాసర్పింతు [illegible] ॥జయ॥

గణనాథుడనుచుని [illegible] దాల్చి
జననియిచ్చినశూల మునుధరించి

జననిమజ్జనశాల యువతుల్ రాకుండ
గనుగాచియున్నట్టి గణపతికిని ॥జయ॥

హరుచేఁబంచత్వ మొంద నంబపార్వతి
తరుణికోపాగ్నికై సురలెల్లరు
వరసి గజశిరముచే మరలజీవితుఁజేయ
కరిముఖుండైనట్టి గణపతికిని ॥జయ॥

పుస్తకములు వలయువారు, అనకాపల్లి, దశ-మంతిరావు రామమూర్తి అనువారివద్దను వ్రాసి, తెప్పించుకొనవలయును.

10 పుస్తకములుకొనువారికి అయిదు పయిసలు తగ్గించబడును.

10466